بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 11.10.2024 (Telugu)**

# అహ్జాబ్ యుద్ధం, బనూఖురైజ యుద్ధ నేపథ్యంలో
# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 11.10. 2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ
نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. ప్రస్తుతం అహ్జాబ్ యుద్ధ ప్రస్తావన కొనసాగుతుంది. గాలి వాన వలన మైదానం ఖాళీ అయిన విషయం చెప్పబడుతుండెను. అల్లాహ్ తఆలా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద నుండి సైన్యములను పారిపోయేటట్లు చేసినప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. اَلْآنَ نَغْزُوْهُمْ وَلَا يَغْزُوْنَنَا అనగా భవిష్యత్తులో మనం ఖురైష్‌లకు విరుద్ధంగా బయలు దేరుతాం, వారు మనకు వ్యతిరేకంగా బయలు దేరరు. అనంతరం నిజంగా ఇలాగే జరిగెను. కందకం ముట్టడి 15 రోజుల వరకు లేదా ఒక కథనం ప్రకారం 20 రోజుల వరకు లేదా ఒక నెల రోజుల వరకు కొనసాగెను. కందక యుద్ధంలో తొమ్మిది (9) మంది అమరులైరి. కాని అన్యారాధకుల ముగ్గురు మంది మాత్రమే చనిపోయిరి.

అహ్జాబ్ యుద్ధం మహిమాన్వితంగా ముగిసెను. దీని గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. సుమారు 20 రోజుల ముట్టడి తర్వాత అవిశ్వాసుల సైన్యం మదీనా నుండి విఫలంగా తిరిగి వెళ్లిపోయెను. వారికి సహకరించిన బనూఖురైజ ప్రజలు కూడ తమ కోటలలోకి తిరిగి పోయిరి. ఈ యుద్ధంలో ఔస్ తెగ ప్రధాన నాయకులు సాద్ బిన్ ముఆజ్ (రజి)కు ఎంతటి గట్టి గాయమైనదనగా వారు దీనితో కోలుకోలేకపోయిరి. ఈ యుద్ధంలో ఖురైష్‌కు ఎంతటి నష్టం వాటిల్లెననగా దీని తర్వాత వారెన్నడు ఇలా ఏకమై బయలు దేరుటకు లేదా మదీనాపై దాడి చేయుటకు సాహసించలేదు. తద్వారా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి అక్షరాలా నిజమైనది.

అవిశ్వాసుల సైన్యం వెళ్లిపోయిన తర్వాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ తిరిగి వెళ్ళాలని అనుచరులను ఆదేశించిరి. ముస్లింలు రణరంగం నుండి బయలు దేరి మదీనాలోకి ప్రవేశించిరి. కందక యుద్ధం లేదా అహ్జాబ్ యుద్ధం ఇలా ఊహించని రీతిలో ముగిసెను. వాస్తవానికి ఇది చాలా భయంకరమైన యుద్ధం. ఇంతకు మించి అకస్మాత్తుగా ముస్లింలపై అప్పటి వరకు ఎలాంటి ఆపద రాకుండెను. దీని తర్వాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో ఇంతకు మించిన ఆపద ముస్లింలకు ఎదురుకాలేదు. ఈ ప్రమాదకరమైన భూకంపం ఇస్లాం భవనంను పునాదులతో సహా

పెకిలించెను. దీని పని ముగిసిందనని బలహీనులు భావించిరి. ఈ ఆపద కఠినసత్వంను బనూ ఖురైజ తిరుగుబాటు రెటింపు చేసెను. ఈ కుట్రలన్నిటి తెరచాటున కృతఘ్నులైన బనూనజీర్ యూదులు దాగి ఉండిరి. వారిపై ఉపకారం చేస్తూ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శాంతియుతంగా మదీనా నుండి వెళ్ళిపోవుటకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అనుమతించి ఉంటిరి. ఈ యూద నాయకులు పన్నిన కుట్రల వల్లనే అరబ్‌లోని పెద్ద పెద్ద తెగలు ఇస్లాంతో శత్రుత్వ కోపంలో ముస్లింలను నామరూపాల్లేకుండా చేయాలని మదీనాలో గుమికూడిరి. అప్పుడు మదీనాలో ప్రవేశించే అవకాశం ఈ మృగాలకు లభించినచో మదీనాలో ఒక్క ముస్లిం కూడ ప్రాణాలు కాపాడుకోలక పోవును. ఏ ప్రతివ్రత ముస్లిం మహిళ సైతం వారి అపవిత్ర దాడుల నుండి సురక్షితంగా ఉండకపోవును. కాని ఇది కేవలం అల్లాహ్ తఆలా అనుగ్రహం, అతని శక్తితో కూడిన పరోక్ష సహాయం వల్లనే ఈ పెద్ద సైన్యం విఫలమై తిరిగి పోయెను. తద్వారా ముస్లింలు కృతజ్ఞత, శాంతియుతంగా తమ గృహాలకు తిరిగి చేరుకొనిరి.

కాని బనూఖురైజ ప్రమాదం అలాగే పొంచి ఉండెను. వారి కుట్రలను అడ్డుకోవడం అనివార్యం అయ్యెను. ఎందుకనగా మదీనాలో వారి నివాసం పక్కలో పాము కంటే తక్కువ లేకుండెను. దీనిని నివారించుటకు బనూఖురైజకు వ్యతిరేకంగా కూడ చర్యలు చేపట్టబడెను. దీనిని బనూఖురైజ యుద్ధమని అంటారు. ఇది జుల్‌కాద ఐదు హిజ్రి అనగా మార్చి, ఏప్రిల్ 627 సం॥లో సంభవించెను. కందక యుద్ధం నుండి తిరిగి వచ్చిన తర్వాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, అనుచరులు ఆయుధాలు పక్కకు పెట్టిరి. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మేము ఇంట్లో ఉండగానే వారి సల్లల్లాహు అలైహి వసల్లంను ఒక వ్యక్తి పిలిచి, ఇట్లనెను. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు ఆయుధాలను పక్కకు పెట్టారా! అల్లాహ్ ప్రమాణంగా మేము ఆయుధాలను పక్కకు పెట్టలేదు. ఇప్పుడే మేము తెగలను వెంబడించిన తర్వాత తిరిగి వస్తు హమ్‌రాఉల్ అసద్ వరకు చేరుకున్నాము. అల్లాహ్ తఆలా వారిని ఓడించెను. బనూఖురైజ వైపు బయలు దేరాలని వారి సల్లల్లాహు అలైహి వసల్లంకు సంజ్ఞ చేసెను. వీరు హజ్రత్ దహియ ఖల్బీ (రజి) గారే కదా అని హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా సందేహించగా వారిని పోలిన హజ్రత్ జిబ్రాయీల్ అలైహిస్సలాం అని సమాధానమిచ్చిరి. బనూఖురైజ వైపు బయలు దేరాలని, అక్కడే అస్ర్ నమాజ్ చదవాలని వారు సల్లల్లాహు అలైహి వసల్లం వెంటనే ప్రకటించిరి. ప్రకటన వినగానే అనుచరులు వేగంగా బయలు దేరిరి. అస్ర్ సమయం దాటి పోతుందనే భయంతో కొందరు అనుచరులు మార్గమధ్యలోనే అస్ర్ నమాజ్ చదువుకొనిరి. కొందరు బనూఖురైజ చేరుకొని సూర్యాస్తమయం తర్వాత అస్ర్ నమాజ్ చదివిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇరు వర్గాలను ఏమియును అనలేదు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ (రజి)ను పిలిచి, వారికి సైన్యపు నల్ల రంగు ఉఖాబీ నామం గల పతాకం ప్రసాదించిరి. అందరికంటే ముందుగా హజ్రత్ అలీ (రజి)ను ఒక బృందంతో ముందస్తు సైన్యంగా ముందుకు పంపిన తర్వాత వారు సల్లల్లాహు అలైహి వసల్లం బయలు దేరిరి.

ముస్లింలు బనూఖురైజను ముట్టడి చేయుట గురించి మరికొన్ని వివరాలు ఇట్లు గలవు. ముట్టడి సుదీర్ఘమైనప్పుడు యూదులకు సంధికి ఎలాంటి పరిస్థితి కనిపించలేదు. వారి నాయకుడు కాబ్ బిన్

అసద్ వారి ముందు మూడు ప్రతిపాదనలను ప్రవేశపెట్టెను. **ప్రథమ:** మనం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించి ఇస్లాంలో చేరుదాం. ఎందుకనగా వారి సత్యం బహిర్గతమైనది. ఇలాయుద్ధం నిశ్చయంగా నిలిచిపోతుంది. **ద్వితీయ:** మనం మన పిల్లలను, స్త్రీలను హతమార్చి తర్వాతి సంఘటనల చింత లేకుండా ఖడ్గములను పట్టుకొని రణరంగంలో దూకవలెను. అప్పుడు ఏమి జరిగినా చింతించ వలసిన అవసరముండదు. **తృతీయ:** నేడు సబత్ (శనివారం) రాత్రి అయినందున ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు తమను తాము మన నుండి సురక్షితంగా భావిస్తారు. కావున నేడు మనం కోటలను దాటి వారి సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులపై దాడి చేద్దాం. బహుశా మనం విజయం సాధించవచ్చును. కాని బనూ ఖురైజ ఈ మూడు ప్రతిపాదనలను అంగీకరించుటకు నిరాకరించెను. కావున ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉండెను. కాబ్ తర్వాత యూదుల మరో నాయకుడు అమర్ బిన్ సాదీ ఇట్లనెను. మీరు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒప్పందం చేసిన తర్వాత దానిని ఉల్లఘించారు. కావున యూదులుగానైనా గట్టిగా ఉండండి, వారికి నష్టపరిహారం చెల్లించండి. కాని ఈ యూదుని ప్రతిపాదన కూడ తిరస్కరించబడెను. కావున అతడు అప్పటికప్పుడే కోటను వీడెను. వారి సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్లిపోవుటకు అతనికి అనుమతి ఇవ్వబడెను. అతనితో వారు సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లనెను. నీ విశ్వసనీయత వలన అల్లాహ్ నీకు మోక్షం ప్రసాదించెను. వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఈ మాటలను విని మరో ముగ్గురు అదే రాత్రి కోట నుండి బయటికి వచ్చి ఇస్లాం స్వీకరించిరి. తద్వారా తమ ప్రాణం, కుటుంబం, తమ కర్మలను రక్షించుకొనిరి.

హజ్రత్ అబూలుబాబ (రజి) సంఘటన కూడ ప్రస్తావించబడెను. దీని గురించి ఇట్లు వ్రాయబడెను. బనూ ఖురైజ కోరినందున చర్చించుటకు వారు సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూలుబాబ బిన్ మున్జిర్ అన్సారీ (రజి)ను వారి కోట లోపలికి పంపిరి. బనూఖురైజ వ్యూహం రచించి హజ్రత్ అబూలుబాబ (రజి) కోటలోకి ప్రవేశించగానే స్త్రీలు, పిల్లలు వచ్చి వారి ముందట రోధించడం మొదలు పెట్టిరి. కనుక హజ్రత్ అబూలుబాబ (రజి) కు వారి పట్ల దయ కలిగెను. వారిట్లనిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ నిర్ణయంను అంగీకరింపచేయడం తప్ప మరో విషయంను ఒప్పుకొనుటకు సిద్ధంగా లేరు. వారిట్లడిగిరి. మేము వారి నిర్ణయాన్ని అంకీరించాలని మీరు భవిస్తున్నారా? అవునని హజ్రత్ అబూలుబాబ (రజి) సమాధానమిచ్చిరి. అదే సమయంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మిమ్ములను హత్య చేయుటకు ఆదేశిస్తారని తమ చెయ్యితో తమ మెడ వైపు చూపుతు హత్య గురించి సంజ్ఞ చేసిరి. ఇది పూర్తిగా తప్పు. ఎందుకనగా అప్పటి వరకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి పక్కా నిర్ణయాణ్ణి వెల్లడించలేదు. హజ్రత్ అబూలుబాబ (రజి) ఇట్లనిరి. నేను అల్లాహ్, అతని ప్రవక్తను మోసం చేశానని నేను భావించుకొంటిని. ఈ సంజ్ఞ ఎందుకు చేశానని నేను పశ్చాత్తాపానికి గురైతిని. **ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్** నేను చదివినాను. తిరిగి వచ్చి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్లక మస్జిద్‌లోకి ప్రవేశించి తనను తాను శిక్షగా దూలంతో బంధించుకున్నాను. నేను చనిపోయేంత వరకు లేదా అల్లాహ్ తఆలా నా పని వలన పశ్చాత్తాపాన్ని ఆమోదించే వరకు ఇక్కడి నుండి నేను కదలనని నిర్ణయించుకొంటిని. ఇబ్నె హిష్షామ్ ఇట్లనిరి. వారు ఆరు రాత్రుల వరకు

బంధించుకొని ఉండిరి. తుదకు అల్లాహ్ తఆలా హజ్రత్ అబూలుబాబ (రజి) పశ్చాత్తాపాన్ని ఆమోదించెను. దీని గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై సూక్తి అవతరించెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. హజ్రత్ అబూలుబాబ (రజి) గురించి ఈ సంఘటనపు ప్రస్తావన సహా సిత్త (ఆరు సరియైన హదీస్ పుస్తకాల)లో లభించదు. చరిత్ర పుటల్లో ఈ ప్రస్తావన ఉన్నది.

తర్వాత కూడ దీని వివరాలు కొనసాగునని తెలిపి హుజూరె అన్వర్ దుఆలకు పిలుపునిచ్చిరి.

పాకిస్తాన్ అహ్మదీయులు స్వయంగా కూడ తమ కొరకు దుఆ చేయవలెను. ప్రస్తుతం వారిని మరింత ఇబ్బందికి గురి చేయుటకు ప్రయత్నాలు కొనసాగుతున్నవి. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు వారు గతం కంటే ఎక్కువ కృషి చేయవలెను. ఎందుకనగా నేను చెప్పినట్లు పరిస్థితులు రోజు రోజుకు క్షీణిస్తున్నాయి. అల్లాహ్ తఆలా కరుణించి, అనుగ్రహించుగాక! ఇలాగే ప్రపంచంలో (వేరే దేశాలలో నివసిస్తున్న) పాకిస్తానీ అహ్మదీయులు కూడ తమ పాకిస్తానీ సోదరుల కొరకు దుఆ చేయండి. కష్టాల నుండి అల్లాహ్ తఆలా వారిని రక్షించుగాక!

ఇలాగే బంగ్లాదేశ్ అహ్మదీయుల కొరకు కూడ దుఆ చేయండి, వారు స్వయంగా కూడ దుఆ చేయవలెను. అల్లాహ్ తఆలా ప్రతి దుష్టత్వం నుండి వారిని రక్షించుగాక! అక్కడ కూడ అహ్మదీయులు చాలా కష్టాలలో చిక్కుకొని ఉన్నారు. అల్‌జజాయిర్ అహ్మదీయుల కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా ప్రతి దుష్టత్వం నుండి వారిని కూడ రక్షించుగాక! వారిని కూడ బంధిస్తున్నారు. వారి విశ్వాసాన్ని అల్లాహ్ తఆలా దృఢంగా ఉంచుగాక! సూడాన్‌లోని అహ్మదీయులు కూడ అక్కడ యుద్ధ పరిస్థితుల వలన కఠిన స్థితులను ఎదుర్కొంటున్నారు. వారి కొరకు కూడ దుఆ చేయండి.

ప్రతి చోట కలిమా పఠించు వ్యక్తి కలిమా పఠించే వ్యక్తి చేతిలోనే కష్టాలకు గురవుతున్నాడు. ఇదే కారణం వలన ఇతరులు, ఇస్లాం వ్యతిరేక ప్రజలు నిస్సంకోచంగా ముస్లింలకు నష్టం కలిగించుటకు ప్రయత్నిస్తున్నారు. చాలా దుఆ చేయండి. అల్లాహ్ తఆలా ఇజ్రాయీల్ ప్రభుత్వ, అమెరికా ప్రభుత్వ, పెద్ద శక్తుల చేతులను ఆపగలడు. సర్వం అతనిలో చేతిలోనే ఉన్నది. కాని ఇందుకు ముస్లింలు సైతం తమ కర్మలను అల్లాహ్ తఆలా ప్రీతి ప్రకారం మార్చుకోవలెను, పరస్పరం సోదరుల ఉదాహరణను చూపవలెను. పరస్పర విభేదాలకు ముగింపు పలకవలెను. కాని ఇది మనకెక్కడా కనిపించడం లేదు. అప్పుడే అల్లాహ్ తఆలా సహాయ వాగ్దానం పూర్తి అగును. లేనిచో సాధ్యం కాదు. ముస్లింలు విశ్వాసులుగా జీవించవలెను. అల్లాహ్ తఆలా మనందరిని, ఇతర ముస్లింలందరిని ఇందుకు అనుగ్రహించుగాక!

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ
اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ
وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ
وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*